# దివ్యాంగులకు అండగా నిలిచింది చంద్రబాబు ప్రభుత్వమే

**ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ**



విజయవాడ ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి : రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం స్పష్టమైన దూరదృష్టి, సంకల్పంతో పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాత్రమేనని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. శనివారం ఉదయం అశోక్ నగర్ లోని తూర్పు తెదేపా కార్యాలయం వద్ద 6వ డివిజన్ కు చెందిన దివ్యంగుడు మోతిక కుమార స్వామికి రూ. 6 వేలు విలువ చేసే ట్రై సైకిల్ ను ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఉచితంగా అందజేశారు.


ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల పింఛన్‌ను రూ.3000కు పెంచి వారి జీవనోపాధికి బలం చేకూర్చి వారికి అండగా నిలిచారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని గత 5 వైసీపీ పాలనలో దివ్యాంగులకు రూపాయి కూడా పింఛన్ పెంచలేదన్నారు. పైగా ఎందరో దివ్యాంగుల పింఛన్లు తొలగించి వారిని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని ఫలితంగా కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. దివ్యాంగుల సమస్యలు వినడానికి కూడా అవకాశాలు లేకుండా జగన్ పరదాల చాటున పాలన చేశారన్నారు. యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పింఛన్లను రూ.3000 నుంచి రూ.6000కు, కొన్ని వర్గాల్లో రూ.5000 నుంచి రూ.15000 వరకు పెంచిందన్నారు. అర్హులైన వారికి త్రీవీలర్ వాహనాలు అందించడం వంటి చర్యలు తీసుకుందన్నారు. దివ్యాంగుల కోసం 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా ఏపీఎస్ఆర్టీసీ నిర్వహిస్తున్న సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించమన్నారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకొని, అడిగిన వెంటనే స్పందిస్తూ వారికి అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, పటమట సతీష్‌చంద్ర, పెనుగొండ శ్రీను తదితరులు ఉన్నారు.

## మహేంద్రనాథ్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



కావలి, ఏప్రిల్ 25, వుదయం ప్రతినిధి:కావలి పట్టణం క్రిస్టియన్ పేటకు చెందిన మతుకుమల్లి మహేంద్రనాథ్ ఉత్తరక్రియల కార్యక్రమం శనివారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి టానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తటవర్తి రమేష్, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్‌వోసి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, ఏప్రిల్ 25, వుదయం ప్రతినిధి:ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 7,50,000 ఎల్‌వోసి పత్రాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆయన కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీ ఒట్టూరు గ్రామానికి చెందిన సింగోతి రాజేష్ మెదడుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం కోమాలో ఉండి చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి సిఫార్సు మేరకు ఆయన చికిత్స కోసం సీఎం సహాయనిధి ద్వారా రూ. 7,50,000 మంజూరు చేయబడింది. ఈ ఎల్ఓసీని ఎమ్మెల్యే రాజేష్ కుటుంబ సభ్యులకు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్య చికిత్సలకు దూరం కావలసిన పరిస్థితి, అప్పులు చేయాల్సిన పరిస్థితి

రాకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందన్నారు. అవసరమైన వారికి వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులు తమ సమస్యలను నా దృష్టికి తీసుకురాగా, వారి పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేయడం ద్వారా ఈ ఆర్థిక సహాయం మంజూరైందని తెలిపారు.

వైద్య ఖర్చులకు అవసరమైన ముందస్తు సహాయం లభించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామలింగేశ్వర నగర్ లో బరియల్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తాం




**తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్**

విజయవాడ ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి: కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి రామలింగేశ్వరనగర్ లో విశ్వబ్రాహ్మణులకు బరియల్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. శనివారంనాడు రామలింగేశ్వర్ నగర్ కు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘంవారు తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో ఎం.ఎల్.ఏ. గద్దె రామమోహన్ ను కలిసి తమ బరియల్ గ్రౌండ్ సమస్యపై వినతి పత్రం సమర్పించారు. తమ సమస్య చాలా కాలంగా పెండింగులో ఉన్నదని, తమకు బరియల్ గ్రౌండు ఒకటి వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గురజాడ సురేష్ విజ్ఞప్తి చేశారు. విజయవాడ కార్పొరేషన్ లో గతంలో తీర్మానం జరిగి రెండు ప్రాంతాలను ఎంపిక చేశారుకానీ బరియల్ గ్రౌండునకు కేటాయింపు జరగలేదని విన్నవించారు. తమ సమస్యకు త్వరగా పరిష్కారం చూపాలని అభ్యర్థించారు. శాసనసభ్యులు గద్దె రామమోహన్ వారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారు. కార్పొరేషన్ అధికార్లతో మాట్లాడి రామలింగేశ్వర్ నగర్ లో బరియల్ గ్రౌండ్ ఏర్పాటునకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమములో విశ్వబ్రాహ్మణ సంఘం ఢిల్లీ ఇంఛార్జి కర్రి వేణు మాధవ్, ఇతర స్థానిక నాయకులు యలమర్తి నాగభూషణం, అత్తలూరి పరబ్రహ్మం, గొర్తి శ్రీనివాస చక్రవర్తి, పి .సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలి



కావలి, ఏప్రిల్ 25, వుదయం ప్రతినిధి :ప్రతి హోటల్ నందు ప్రజలకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కావలి ఆర్డిఓ ఎలీషా తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల ఆదేశాల ప్రకారం, కావలి పట్టణంలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చేపట్టిన చర్యలలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి డి ఎలీషా శనివారం సాయంత్రం పలు రెస్టారెంట్లు హోటల్ల ను తనిఖీ చేశారు. పట్టణంలోని లే క్యూ రెస్టారెంట్, డాల్ఫిన్ డాబా హోటల్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా హోటళ్లలోని వంటశాలలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన, శుభ్రమైన ఆహార పదార్థాలనే అందించాలని ఆదేశించారు. గడువు ముగిసిన (ఎక్స్పైరీ డేట్ ముగిసిన) సరుకులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని హోటల్ యాజమాన్యాలకు హెచ్చరించారు.ఆహార భద్రతా ప్రమాణాలపై రాజీ లేకుండా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ పి శ్రావణ్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.






# గ్రామ సచివాలయం ఉద్యోగులపై ప్రైవేటు వ్యక్తుల కర్ర పెత్తనం...!?

**★ ప్రభుత్వ సొమ్ము స్వాహా చేస్తున్నా పట్టించుకోని అధికార గణం.**

**★ ప్రైవేటు వ్యక్తులకు కొమ్ముకాస్తున్న అధికారుల వ్యవహార శైలిపై పెదవి విరుస్తున్న ప్రజానీకం.**




నాయుడుపేట, ఏప్రిల్ 25, వుదయం ప్రతినిధి : ఆ గ్రామ సచివాలయంలో ఉద్యోగుల హవా కంటే ప్రైవేటు వ్యక్తుల హవానే ఎక్కువట...!? ప్రైవేటు వ్యక్తులు చెప్పిన మాట వినని సచివాలయం సిబ్బందిపై జులుం ప్రదర్శిస్తారట...!? స్వంత గ్రామమని... ఆ ప్రైవేటు వ్యక్తులు చెప్పిన మాటే వినాలని... వారు చెప్పిన పని చేయాలని... లేకుంటే ఉద్యోగం చేయలేరని... ఇలాంటి బెదిరింపులతో ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వ్యక్తులు స్వాహా చేస్తున్న వైనం తిరుపతి జిల్లా మేనకూరు గ్రామ సచివాలయంలో చోటు చేసుకుంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాయుడుపేట మండలంలో మేనకూరు గ్రామపంచాయతీ అతిపెద్ద పంచాయతీగా ఉంది. ఈ పంచాయతీలో పారిశ్రామికవాడ కూడా ఉంది. అయితే ఈ గ్రామ సచివాలయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణ కంటే ప్రైవేటు వ్యక్తుల అజమాయేషే ఎక్కువగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గత ఐదు సంవత్సరాల నుంచి మేనకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి యంత్రాల వద్ద నుంచి పరిశ్రమలలో అధికారుల పేరు వాడుకొని వసూలు చేసే అనధికారిక సొమ్ము వరకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. ప్రైవేటు వ్యక్తుల అక్రమ సంపాదనకు అడ్డు తగిలే ఏ అధికారినైనా లేదా ఏ సిబ్బంది నైనా బదిలీ చేస్తామని ప్రైవేటు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామ సచివాలయంలోకి సామాన్య ప్రజలు వారి వారి పనులు నిమిత్తం వెళితే మొదటిగా ప్రైవేటు వ్యక్తులకు సలాం కొడితేనే పనులు చేయాలని సచివాలయం సిబ్బందికి సచివాలయంలో కూర్చున్న ప్రైవేటు వ్యక్తులు హుకుం జారీ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్రామ సచివాలయంలో జులుం ప్రదర్శిస్తున్న ప్రైవేటు వ్యక్తులకు జిల్లా అధికారుల అండదండలు ఉన్నాయని తద్వారా ప్రైవేటు వ్యక్తులను ఎవరు ఏమి చేయలేరని గ్రామ సచివాలయం సిబ్బందితోపాటు ప్రజలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రైవేటు వ్యక్తులకు కొంతమంది ప్రభుత్వ అధికారుల అండదండలు ఉంటున్న నేపథ్యంలోని ఇలా ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామ సచివాలయంలో ప్రైవేటు వ్యక్తులు నెలకు దాదాపు లక్ష రూపాయలకు పైగా అనధికారిక సొమ్మును వివిధ రూపాలలో వసూళ్లు చేస్తున్నారని ప్రజలు బాహాటంగా ఆలోచిస్తున్నారు. ఈ సులభతర సొమ్ముకు అలవాటు పడిన ప్రైవేటు వ్యక్తులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తూ పూట గడుపుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. జిల్లాస్థాయి అధికారులు మేనకూరు గ్రామపంచాయతీ సచివాలయంపై తనిఖీలు చేపట్టడమే మరిచిపోయారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ గ్రామ సచివాలయంపై ఉన్నట్లయితే ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు కట్టడి చేయగలిగే వారని ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఇకనైనా జిల్లా అధికారులు ప్రైవేటు వ్యక్తులు ఇచ్చే మామూళ్ల మత్తును వదిలి మేనకూరు గ్రామ సచివాలయంలో జరుగుతున్న తంతుపై విచారణ చేపట్టి ప్రైవేటు వ్యక్తుల ఆగడాలను కట్టడి చేసి ప్రజలకు స్ఫూర్తిదాయకమైన పాలన అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కాలువల మరమ్మతులపై వెంటనే చర్యలు తీసుకోండి



ఆత్మకూరు (వుదయం ప్రతినిధి ) ఏప్రిల్ 25వ తేదీ జిల్లాలో రానున్న పంటకాలానికి సాగునీటిని విడుదల చేసే లోపు కాలువల పూడికతీత, మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ—రైతులకు సమయానికి సాగునీరు అందాలంటే ముందస్తు చర్యలు అత్యవసరమని స్పష్టం చేశారు. రెండో పంటకు సాగునీరు విడుదల నేపథ్యంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో జలాశయంలో ప్రస్తుతం ఉన్న 58 టీఎంసీల నీటిలో 49 టీఎంసీలను వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దాదాపు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన ఈ సమయంలో కాలువలు సక్రమంగా లేకపోతే నీరు చివరి దాకా చేరక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో వచ్చిన మెంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న కాలువలు, చెరువుల మరమ్మతుల కోసం ఆత్మకూరు నియోజకవర్గంలో 199 పనులకు ఎఫ్‌డీఆర్ నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ, ఆ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయో అధికారులు ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.సుమారు రూ.10 కోట్లకు పైగా వ్యయంతో ఎఫ్‌డీఆర్ పనులు ప్రతిపాదించినట్లు తెలిసినా, ఏ మండలంలో ఎలాంటి పనులు చేపట్టారు, వాటి పురోగతి ఏమిటో స్పష్టత ఇవ్వాలని అన్నారు. అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే 165 చెరువులను తక్షణమే పరిశీలించి, సాగునీరు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రణాళికాబద్ధంగా పనులు వెంటనే ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు.

# త్వరలో గ్రేటర్ విజయవాడగా ప్రకటన

**150 గజాల స్థలం లోపు ఉన్న వారికి పూర్తిస్థాయి హక్కులతో ఇళ్ళ పట్టాలు మంజూరు చేస్తాం**

**టవర్‌లైన్ రోడ్డును మరింత సుందరంగా అభివృద్ధి చేస్తాం**

**4వ డివిజన్‌లో రూ.20 లక్షల అంచనా వ్యయంతో డివైడరు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి: విజయవాడ నగర వాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న గ్రేటర్ విజయవాడ హోదాను త్వరలో ప్రకటిస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ ఎన్ఏసీ కళ్యాణ మండపం సమీపంలో ఉన్న హైటెన్షన్ లైన్ రోడ్డులో రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన డివైడరు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా చట్టబద్ధత కల్పించిన రోజుల వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి పనులకు విజయవాడలో శంకుస్థాపన చేశామ పేర్కొన్నారు. ఏపీసీపీడీసీఎల్ కార్పోరేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విజయవాడ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మూడు గంటలకు పైగా సమావేశం జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో జీవో నెంబరు-30 ప్రకారం నగరంలోని 150 గజాల లోపు స్థలం ఉన్న ప్రతి ఒక్క యజమానికి పూర్తి స్థాయి హక్కులతో ఆ స్థలాన్ని వారి పేరుతో క్రమబద్ధీకరణ చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టరును ఆదేశించారన్నారు. విజయవాడలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటుగా అన్ని సమస్యలను పరిష్కరించమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. విజయవాడ వాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న గ్రేటర్ విజయవాడను త్వరలో ప్రకటిస్తారన్నారు. గత వైఎస్సార్‌సీపీ కౌన్సిల్ సమయంలో అభివృద్ధి పనులకు టీడీపీ కార్పోరేటర్లు చాలా ఇబ్బందులు పడ్డారని, అభివృద్ధి పనులు చేయించుకోడానికి వైసీపీతో యుద్ధం చేయాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ప్రభుత్వ సహాయంతో నగరాభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధిపై సుమారు మూడు గంటలకుపైగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించామన్నారు. తాము తెలియజేసిన అన్ని సమస్యలను పరిష్కరించమని అధికారులకు చెప్పారని తెలాపారు. తాగునీరు, ట్రాఫిక్, డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటుగా నగరంలో పలు ప్రాంతాల్లో మినీ ఎస్టీపీలు నిర్మాణం చేయమని చెప్పారన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ టవర్ లైన్ రోడ్డుగా పిలుస్తున్న ఈ రోడ్డు ఇక నుంచి నల్లూరి అంజమ్మ చక్రధర్ రోడ్డుగా రూపాంతరం చెందిందన్నారు. ఎన్ఏసీ వారు ఎంతో విలువైన భూమిని ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో కార్పోరేషన్‌కు అప్పగించారన్నారు. 2014-19 సంవత్సరంలో టీడీపీ హాయంలో ఈ రోడ్డు నిర్మాణ పనులకు బీజం వేశామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ రోడ్డు అభివృద్ధి గురించి అస్సలు పట్టించుకోలేదన్నారు. 2024వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మళ్ళీ ఈ రోడ్డును అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఇప్పుడు రూ.20 లక్షల వ్యయంతో ఈ రోడ్డులో డివైడర్ నిర్మాణం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ రోడ్డును మరింతగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తుమాటి ప్రేమనాథ్, జాస్తి సాంబశివరావు, పాతూరు సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, గొల్లపూడి నాగేశ్వరరావు, రాజామణి, ఆంజనేయ వాసు, గోపాలకృష్ణ, దయాల శిరీషాగాంధీ, అబ్దుల్ కలాం, సురేంద్ర, దాసరి గాబ్రియేల్, పడాల గంగాధర్, గల్లా రవి,కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ.దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.




# 140వ మే డే ను ఘనంగా జరుపుకోవాలి



**భూపాలపల్లి ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):**

ప్రపంచ కార్మిక పోరాట దినం. 140వ. మే డేను. నాలుగు లేబర్ కోడులకువ్యతిరేకసామ్రాజ్యవాద యుద్ధాల విధ్వంసనికి. నిరసనగా మేడేను . జరుపుకోవాలని భూపాలపల్లి. ఓసిపి3లొ సంఘటిత. అసంఘటిత. కార్మికుల సమక్షంలో మే డే. పోస్టర్. కరపత్రాలను ఏఐఎఫ్టు యు. రాష్ట్ర నాయకులు. చంద్రగిరి శంకర్. రిలీజ్ చేయడం జరిగింది. చంద్రగిరి శంకర్ మాట్లాడుతు 1886. మే 1న. అమెరికాలోని చికాగో కార్మికులు. యజమాన్యం. కార్మికులను. కట్టు బానిసలుగా చూస్తూ. 18 .గంటల పని చేయించుకుంటు.సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా.శ్రమ దోపిడి చేస్తున్న యజమానియానికి వ్యతిరేక శాంతియుతంగా. అమెరికా . చికాగో నగరములో. హే మార్కెట్ నుండి.. పని గంటలకు. వ్యతిరేకంగా . ఉద్యోగ భద్రతకు సమస్యల పరిష్కారం కోసం. చికాగో కార్మిక వర్గం. ఊరేగింపు చేస్తున్నటువంటి క్రమంలో. యజమాన్యానికి అనుకూలంగా . వెవరిస్తున్న రాజ్యం. ఎలాంటి సమాచారం లేకుండా. ఊరేగింపు పై. పాసవికంగా కాల్పులు జరపడంతో.కార్మికులు ప్రాణాలు కోల్పోతు. కార్మికుల . తెల్ల చొక్కాలను .రక్తంతో తడిపి. ఎర్ర జెండాగా ఎగరవేయడం జరిగింది. చికాగో అమర వీరుల అమరత్వంతో. సాధించుకున్న. 8. గంటలపని . కార్మిక హక్కులను సాధించుకొని అప్పటినుండి ఇప్పటివరకు కొనసాగుతునే ఉన్నాయి. ఆనాటి నుండి ఇప్పటివరకు చికాగో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటు ప్రపంచ కార్మిక వర్గం మే డే ను ఒక పండుగగా జరుపుకోవడం జరుగుతుంది. అనేక ఉద్యమాలు చేసి. ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను. కార్మిక చట్టాలను. కేంద్ర బిజెపి ప్రభుత్వం. ఒక్కొక్కటి హరించి వేస్తూ. భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ. అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను. కార్పొరేట్ శక్తులకు అమివేస్తూ. మూసివేస్తూ. కార్మిక వర్గాన్ని. వారి కుటుంబలను. నడిరోడ్డు మీదికినెట్టివేస్తూ. ఆకలి చావులకు. ఆత్మహత్యలకు. కారణ మవుతుంది.
29 కార్మిక చట్టాలను ఎత్తివేస్తూ. కార్మిక వ్యతిరేక. నాలుగు లేబర్ కోడులను. ప్రవేశ పెడుతు. సంఘటిత అసంఘటిత. కార్మిక వర్గానికి. ఉద్యోగ భద్రత లేకుండా. చేస్తూ. కాంట్రాక్టీకరణ . ప్రైవేటీకరణ కొనసాగిస్తూ కార్మికులపై. పని భారాన్ని మోపుతు. కట్టు బానిసలుగా. చేసే నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకున్నంతవరకు కార్మిక వర్గం ఉద్యమించాలని. ఆధిపత్యం కోసం కొనసాగుతున్న సామ్రాజ్యవాద యుద్ధాల వల్ల.
అమాయక ప్రజలు. పసిపిల్లలు. ప్రాణాలను కోల్పోతున్నారు. ఆర్థిక. సంక్షోభానికి. నెట్టు వేయబడుతున్నాయి. నిత్యవసర ధరలు. సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితికి నెట్టబడుతున్నాయిసామ్రాజ్యవాద యుద్ధాలను నిలిపివేసి శాంతియుత వాతావరణం నెలకొల్పాలనికేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని. ఏఐఎఫ్టియు. రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోందనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఎం రవి జే మల్లేష్ జె నవీన్ జి రాజు పి వెంకటేష్ బి అనిల్ ఎన్రాజు కే రమేష్ వినోదం దేవేంద్ర కుమార్ మల్లికార్జున్ గణేష్ ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల వైద్య విద్యార్థుల వసతి

**భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ఏప్రిల్ 25 (వుదయం విలేకరి)**

వైద్య కళాశాల మరియు వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్ మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్లు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



**---ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి**

**హసన్ పర్తి ఏప్రిల్25 (వుదయం ప్రతినిధి):**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి అన్నారు. శనివారం హసన్ పర్తి మండలం అనంతసాగర్, జయగిరి, ఎల్లాపూర్, నాగారం, ముచ్చర్ల గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తంగెళ్లపల్లి తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ... రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రూ.2389/తో పాటు సన్న వడ్లకు అదనంగా క్వింటాకు రూ. 500/బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అనంతసాగర్, జయగిరి,నాగారం గ్రామాల సర్పంచులు రామంచ వెన్నెల, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, సందరాజు లావణ్య, కాంగ్రెస్ నాయకులు రామంచ దయాకర్, సందరాజు సంతోష్, చిర్ర విజయ్ కుమార్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, రేణుకుంట్ల అశోక్, ఎర్ర ప్రకాష్, జోర్క పూల, బండ చంటి రెడ్డి, సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఆరోగ్యం కోసం ప్రతి ఒకరు కృషి చేయాలి



**– లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమౌళి**

**కాజీపేట, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ వడ్డేపల్లి పింగిళి కళాశాలలో జూలాజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి. చంద్ర మౌళి మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమాజ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక రోజు తప్పకుండ డ్రై డేను పాటించాలి అన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెరిగి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి ప్రేరణ కలిగింది అని భావిస్తున్నాను అని అన్నారు.
జూలాజీ విభాగాధిపతి డా. జి. సుహాసిని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మరియు వాటి నివారణపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదలను నియంత్రించడం, మస్కిటో నెట్స్ మరియు రిపెలెంట్స్ వినియోగించడం వంటి చర్యలను పాటించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో విభాగ సభ్యులు డా. లక్ష్మణ్ సింగ్,డా. బి. కల్పన, డా. పి. సుభాషిణి తమ సహకారం అందించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ

**– రూ. 36,116 అందజేసిన గుండెబోయిన దంపతులు**



**నడికుడ, ఏప్రిల్ 25 ఉదయం ప్రతినిధి) :**

ధర్మారంగ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి విరాళాలు పోటెత్తుతున్నాయి. ఆలయ నిర్మాణంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహాయాన్ని అందిస్తూ ఉదారత చాటుకుంటున్నారు. ఈ క్రమంలో, ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం ప్రోత్సాహంతో ప్రముఖ దాతలు గుండెబోయిన మమత రమేష్ దంపతులు తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ నిర్మాణ నిమిత్తం రూ. 36,116/ నగదును కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.కమిటీ కృతజ్ఞతలు:విరాళం అందించిన దాతలకు గౌడ సంఘం మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఆ కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ధర్మసాగర్,ఏప్రిల్25 (వుదయం ప్రతినిధి)**

ఈ రోజ ధర్మసాగర్ మండలం , ధర్మసాగర్ గ్రామంలో, ఐకెపి సెంటర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతిఏలియా, ఉప సర్పంచ్ కొమురమ్మ, ఎంపీడీవో అనిల్ కుమార్,
బొడ్డు కుమార్ మండల సమాఖ్య, ఏపిఎం మహేందర్, సిసి గంగ గ్రామైక్య సంఘం. వారు వివో ఏ రజిత గంగ అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు. సోమదేవరపల్లిలో సీసీ సంపద సిఏఆర్ రాజు పోలు భాగ్యలక్ష్మి , అధ్యక్షురాలు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు .
దేవునూర్ లో సర్పంచ్ అధ్యక్షతన హింగరవి మహిళా సంఘం వివోఏ ఎం రజిత అధ్యక్షురాలు మహిళా సంఘ సభ్యులు రైతులు ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లో ఉత్సాహంగా పాల్గొన్నారు .

# ఏప్రిల్ 27న రాష్ట్రవ్యాప్త ఫర్టిలైజర్ దుకాణాల బందు

**లింకు ఉత్పత్తులు లేకుండా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్**
**– పరకాల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు.**



**పరకాల, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఏప్రిల్ 27న (సోమవారం) రాష్ట్ర వ్యాప్త దుకాణాల బంద్‌కు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఆగ్రో ఇన్పుట్ డీలర్ అసోసియేషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఈ బంద్ కార్యక్రమాన్ని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాలలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలను ఈ నెల 27వ తేదీ న బంధు నిర్వహిస్తూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పరకాల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.
ప్రధాన డిమాండ్లు ఇవే : ఎరువుల ఉత్పత్తిదారులు ఫర్టిలైజర్ సరఫరాపై తప్పనిసరిగా రవాణా సౌకర్యాన్ని కల్పించాలి.లింకు వ్యాపారం వద్దు, ఎరువుల సరఫరాతో పాటు డీలర్లపై అనవసరమైన ఇతర ఉత్పత్తులను రుద్దకూడదు. ఎటువంటి నిబంధనలు లేకుండా ఎరువులు అందించాలి.
ఈ సందర్భంగా పరకాల అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు,
గ్రామాలలోని డీలర్లు ఈ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని తమ దుకాణాలను మూసివేయాలని కోరారు. డీలర్ల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యవర్గ సభ్యులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని గందె వెంకటేశ్వర్లు కోరారు.

# దోమలపై దండయాత్ర!మలేరియా రహితమే లక్ష్యం

**– డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య**



**హనుమకొండ రూరల్, ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) :**

2030 నాటికి మలేరియా రహిత సమాజం ఏర్పడాలంటే ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ సమష్టిగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఎ. అప్పయ్య పిలుపునిచ్చారు. 'ప్రపంచ మలేరియా దినోత్సవం' సందర్భంగా శనివారం పెద్దమ్మగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్నాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించడం ద్వారా దోమల ఆవాసాలను నిర్మూలించాలి. జీడబ్ల్యూఎంసీ, పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మలేరియా కేసులు తగ్గించేలా చర్యలు చేపట్టాలి.ముఖ్య అతిథి బోడ డిన్నా మాట్లాడుతూ పెద్దమ్మ గడ్డ పరిధిలో మురికివాడలు ఎక్కువగా ఉన్నందున వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం పెద్దమ్మ గడ్డ వీధుల గుండా నినాదాలతో ర్యాలీ నిర్వహించి, జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. 2030 కల్లా మలేరియా నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎం హెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, డెమో అశోక్ రెడ్డి, నాయకులు హనుమకొండ రాజు, అధికారులు ఖాదర్ అబ్బాస్, విప్లవ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, కేఎంసీ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు



**ధర్మసాగర్ ఏప్రిల్ 25 ( వుదయం ప్రతినిధి )**

ఈరోజు దాసరి రాజ్ కుమార్ మాట్లాడుతూ, నారాయణగిరి 7 వార్డ్ నెంబర్ ఒడీసీఎంఎస్ (ఐకేపీ) ద్వారా రైతులు మోసపోతున్నారు. ఒక బస్థ 40కిలోలు బస్థకి 42లేదా 43 కిలోలు తీసుకుంటున్నారు. అంటే ఒక క్విట్టన్ కు 6 నుండి 7 కిలోల వరకు రైతులు మోస పోతున్నారు. మరియు రైతులు గమనించాలి. మనం ఎన్ని బస్తాలు ఇచ్చినం, ఎన్ని క్వింతన్లు అయింది. దాని రేటు ఎంత మనకు ఎంత మన అమౌంట్ అకౌంట్ లో జామచేసారు. అనేది చూసుకోవాలి తప్పని సరిగా తెలియనివాల్లను మోసం చేస్తున్నారు. కొందరు జాగ్రత్తగా ఉండాలని, రైతాంగాన్ని ముందు తీసు కెళ్ళాలనీ కోరుకుంటున్నాను.

# ఘనంగా మలేరియాపై అవగాహన ర్యాలీ



**జనగామ, ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) :**

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ ఎక్స్ రోడ్స్ వరకు సాగిన ఈ ర్యాలీని జిల్లా జెడ్పీ సీఈఓ రంగారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ కమిషనర్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

**ముఖ్య అంశాలు:**

ముందస్తు జాగ్రత్తలే శ్రీరామరక్ష, మలేరియా వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాపాయాన్ని తప్పించవచ్చని డీఎంహెచ్ఓ డా. మల్లిఖార్జున్ రావు తెలిపారు.ప్రభుత్వ లక్ష్యం 'మలేరియా రహితభారతదేశం'సాధనకోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మలేరియా పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, యూపీహెచ్‌సీ, బీడీకే వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,
ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాజాత బృందం ప్రదర్శనలు, ఫ్లకార్డుల ద్వారా మలేరియా లక్షణాలు, నివారణోపాయాలపై అవగాహన కల్పించారు.

# 4 అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే, పోషణ ప్రదర్శన.



**నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 25.**

నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట4 అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే, పోషణ పక్వాడ్ ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశానికి సిడిపిఓ మధురిమ అధ్యక్షత వహించగా, మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిడిపిఓ మధురిమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు ప్రాథమిక విద్య అందిస్తూ పాఠశాలలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అంగన్వాడీ భవన సమస్యలను ప్రస్తావించగా, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది వేసవి కాలంలో పిల్లల ఆరోగ్య సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రామోజు రోజా రాణి, ఎలకంటి విజయ్ కుమార్, మనిషా, సూపర్వైజర్ అరుణ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, గౌసియా, ఆయా సునీత, విద్యా కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ, రాజమణి, రమ, రజిత,ఉమ, చంకేసి అనిత, గూడూరు రమ్య, చామంతుల మానస, పొనగంటి సహస్ర, బూస ప్రవళిక, మౌనిక, సిద్రా ముజాహిద్, నుస్రత్, సాజియా, ఆసిఫా, కవిత, సుస్మిత, దివ్య, శిరీష, సరిత, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద స్థలం సరిపోక రైతుల తీవ్ర అవస్థలు



**మహాదేవపూర్ ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు సరిపడింత స్థాలం లేకపోపోవడం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆరోపించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించిన రైతులు, అక్కడ ధాన్యం కుప్పలు పోయడానికి కూడా తగినంత ఖాళీ స్థలం లేక నానా అవస్థలు పడుతు సరైన సదుపాయాలు లేని కారణంగా ధాన్యం ఆరబెట్టుకోవడం కూడా ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్ల వద్ద కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టిన ధాన్యాన్ని తరలిద్దామంటే అదనపు ఖర్చులు
అవుతాయని ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి, కొనుగోలు కేంద్రంలో అదనపు స్థలాన్ని కేటాయించాలని రైతులు కోరుతున్నారు.

# నాగారం గ్రామ చేనేత సహకార సంఘం

**ఓటర్ లిస్ట్ పై స్పష్టత ఇవ్వాలంటూ డివో సునీతకి వినతి పత్రం.**

పరకాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేశారు మొదట ఓటరు లిస్టు తయారు చేసి పబ్లిక్ లో ప్రదర్శన కోసం పెట్టాలి కానీ కొన్ని సంఘాలు పెట్టలేదు. ఈరోజు "చేనేత ఓటరు లిస్టు గోప్యతా " అని పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జౌళి శాఖ హన్మకొండ జిల్లా ఉన్నతాధికారులు హుటాహుటిన పరకాల శ్రీనివాస సహకార సంఘంను సందర్శించి పరకాల సంఘం ఓటరు లిస్టు సరిగానే ఉంది అని కితాబు ఇచ్చారు. అనంతం పరకాల మండలం నాగారం గ్రామ చేనేత సహకార సంఘం ఓటరు లిస్టు గురించి అడుగగా నీల్లు నమిలిన సంఘం అధ్యక్షుడు క్యాతం రాజసమ్మయ్య. చేనేత సహకార సంఘం సభ్యుల ఓటరు లిస్టు తయారులో అలసత్వం వహించిన నాగారం చేనేత సహకార సంఘం చైర్మన్ క్యాతం రాజసమ్మయ్య ను మందలించిన డిఓ సునితా మేడం. రేపటి 26042026 రోజున ఓటరు లిస్టు నాగారం సంఘం నోటీసు బోర్డుపై పెట్టగలననీ లిఖిత పూర్వకంగా వ్రాసి ఇచ్చిన సంఘం అధ్యక్షుడు క్యాతం రాజసమ్మయ్య.అనంతం స్థానికులు కొంతమంది పద్మశాలి కులస్తులు మాకు కూడ పరకాల శ్రీనివాస సహకార సంఘంలో సభ్యత్వం కల్పించగలరని జౌళి శాఖ డిఓ సునితా మేడం గారికి దరఖాస్తు చేసుకున్నారు. మీ దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపిస్తాను అవకాశం ఉంటే మీకు సభ్యత్వం ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# రైతుల హరిగోశ గన్ని బ్యాగులు లేక అన్నదాతలు ఆగామాగం

**మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ రైతుల పక్షాన ఎర్రబెల్లి ధర్నా**



**రాయపర్తి ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

రైతులు పండించిన ప్రతి గింజను కొంటాం అని ఆర్భాటంగా హామీలు ఇచ్చి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమల్లో మాత్రం పూర్తిగా మొక్కజొన్న కొనుగోలు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రాయపర్తి మండల కేంద్రంలో రైతన్నలు రోడ్డు ఎక్కారు మండలంలో మొక్కజొన్న కొనుగోలు లో ఎలాంటి జాప్యం చేయకుండా త్వరగా కొనుగోలు చేపట్టాలని కోరుతూ రాయపర్తి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై 300 మంది రైతులు ఆందోళనకు దిగారు. రైతులకు మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు గత కొద్దిరోజులుగా మొక్కజొన్న తీసుకొని కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన గోనే సంచుల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండకు మొక్కలు రంగు మారుతాయి.వానొస్తే పూర్తిగా నష్టపోతామంటూ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి ఎర్రబెల్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి గోనె సంచులు రవాణా వ్యవస్థ స్టోరేజ్ సామర్థ్యం కోసం గోదాములు వెంటనే ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండింది కానీ సగం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి తెరిచిన పాపాన పోలేదు.తెరిచిన కేంద్రాలను లారీలు లేవు బస్తాలు లేవు ఇది ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అని మండిపడ్డారు.లారీలు బస్తాలు సమకూర్చి కింటాకు రూ" 2400 మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమీ రెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు. మండల నాయకులు లేత ఆకుల రంగారెడ్డి ,మాజీ సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడితలలో మలేరియా నిర్మూలనపై అవగాహన

**చిట్యాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)**

ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం భాగంగా మరియు ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. మధుసూదన్, మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రజలకు మలేరియా వ్యాధి నివారణపై కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వల్ల వస్తుందని తెలిపారు. తీవ్రమైన జ్వరం, చలి వణుకులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. సరైన సమయంలో పరీక్షలు చేయించుకుంటే మలేరియాను పూర్తిగా నయం చేయవచ్చని, దోమల పెరుగుదలను అరికట్టాలని సూచించారు. దోమతెరలు ఉపయోగించాలన్నారు. మలేరియా అధికారి సుధాకర్, జిల్లా అకడమిక్ రమేష్, సబ్ యూనిట్ అధికారులు హలీం, ఇతర వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు మరియు జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)**

చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల వెంకట్రావు పల్లె పాఠశాలలో శనివారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగాగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల అధికారిగా జోన్ బాధ్యుడు చేరు ప్రభాకర్ నిర్వహించడం జరిగింది డిటిఫ్ మండల అధ్యక్షులుగా వి వెంకట్రాం నరసయ్య ఎంపీ యుపిఎస్ గిద్ద ముత్తారం ప్రధాన కార్యదర్శిగా ఎస్ చిరంజీవి ఎంపీపీ ఎస్ వెంకట్రా రావుపల్లి జిల్లా కౌన్సిలర్లుగా ఎం సుధాకర్ శంకర్ విజయలక్ష్మి రాంసింగ్ ఉపాధ్యక్షులుగా వసంత రాజుగారు రమేష్ కార్యదర్శులుగా బిక్షపతి దేవేందర్ సుమలత సరళాదేవి ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎస్ వెంకట ప్రసాద్ రమేష్ సల్మా ఈ సందర్భంగా జోన్ బాధ్యుడు చేరు ప్రభాకర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రామ్ నరసయ్య చిరంజీవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ప్రజా ప్రభుత్వము 2026 27 వార్షిక బడ్జెట్లో విద్యకు 15% నిధులు అందరికి సమాన విద్య అందుతుందని సమాన ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఈ సందర్భంగా జోన్ బాధ్యుడు చేరు ప్రభాకర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రాము నరసయ్య చిరంజీవులు పేర్కొన్నారు.

